## ప్రభుత్వం (సెస్) లైసెన్స్ పునరుద్ధరణలో చేస్తున్న ఆలస్యంపై రాజకీయ విమర్శలు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) లైసెన్స్ పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలస్యంపై రాజకీయ విమర్శలు ముదురుతున్నాయి. బీఆర్ఎస్ నేత, కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... సెస్ లైసెన్స్ గడువు మార్చి 31తో ముగిసినా, ఇప్పటివరకు పునరుద్ధరణ జరగకపోవడం వల్ల వినియోగదారుల్లో గందరగోళం నెలకొన్నదని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెస్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించిన వినోద్ కుమార్... ఇటీవల ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సిరిసిల్ల పర్యటనను ప్రస్తావిస్తూ.. సెస్‌ను ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన సెస్... ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తుచేశారు. పవర్‌లూమ్ పరి శ్రమ, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తూ సిరిసిల్ల అభివృద్ధికి పునాది వేసిందని వివరించారు. సెస్‌లో అవినీతి, నష్టాలున్నాయనే ఆరోపణలను ఖండించిన ఆ యన... రాష్ట్ర ప్రభుత్వమే సెస్‌కు సుమారు 700 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. గతంలో పలు ముఖ్యమంత్రులు సెస్‌ను రద్దు చేయాలని ప్రయత్నించినప్పటికీ... దాని ప్రాముఖ్యతను గుర్తించి కొనసాగించారని వినోద్ కుమార్ చెప్పుకొచ్చారు.. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి... సెస్ లైసెన్స్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సెస్‌ను కాపాడుకునేందుకు అందరూ కలిసి జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## కన్నుల పండుగ హనుమాన్ జయంతి వేడుకలు



- రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగ్రహారం జోడి ఆంజనేయ స్వామి ఘనంగా జయంతి
- 108 సార్లు హనుమాన్ చాలీసా ధ్యానం చేసి ఎంతో ఇష్టమైన ఆంజనేయ స్వామికి వడమాల తమలపాకుల మాల వేసి పూజ

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** చైత్ర పౌర్ణమి సందర్భంగా అగ్రహారంలో హనుమాన్ జయంతిని వేడుకలు ఘనంగా జరగనున్నాయి ఏప్రిల్ 2, గురువారం నాడు చైత్ర పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వాయుపుత్రుడైన ఆంజనేయ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని, దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహిస్తారు. 41 రోజుల దీక్షను ఈరో జు రేపు విరమిస్తారు, అలాగే నిస్వార్థ సేవకు, ధైర్యానికి ఆంజనేయుడు ప్రతీకగా భక్తులు ఆరాధిస్తారు బంధుమిత్రులకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు, ఆపదలు తొలగాలని కోరుతూ సందేశాలు పంపుకుంటారు. హనుమాన్ జయంతి రోజున ఆంజనేయ స్వామిని ఆరాధించడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయని, మానసిక ధైర్యం కలుగుతుందని విశ్వాసంతో భక్తిశ్రద్ధలతో స్థానిక జిల్లా ప్రజలు అత్యధిక సంఖ్యలో అందరూ పూజలో పాల్గొంటారు అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం వేడుకలు కన్నుల పండుగ జరుగుతాయి.


## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఆడిటోరి యంలో గురువారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఇక్కడ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. సౌజన్య,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ, క్యాషియర్ తిరుపతి, అధికార ప్రతినిధులు లక్ష్మీపతి, మల్లేశం, రామ.ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాజు గౌడ్, మల్లికార్జున్.బుర్ర చిన్న అంజయ్య , పరశురాములు , బండారి శ్రీనివాస్ , పాకాల అంజయ్య , బాలసాని అంజయ్య, దేవరాజు, కార్తీక్ గౌడ్, మహేష్, శివ కుమార్, శ్రీనివాస్, రవి, పందిర్ల శ్రీనివాస్, పార్శిరాములు తదితరులు పాల్గొన్నారు.

## NPDCLలో CESS విలీనం సరికాదు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** సెస్ ను ఎన్పీడీసీఎల్ లో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ తీర్మానం చేయవలసిన జిల్లెల్ల గ్రామ రైతులు, బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రైతులు, BRS నాయకులు మాట్ల మధు,దుబ్బాక రమేష్,నర్రా సతీష్ రెడ్డి, అబ్బాడి అనిల్ రెడ్డి, వీణ తాజోద్దీన్, బోల్గం శ్రీనివాస్, మాదారపు సత్తి రెడ్డి,నర్రా నరేందర్ రెడ్డి,నరేష్, దేవయ్య, నర్సిరెడ్డి, అశోక్, లద్దు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు

- 700 సంవత్సరాలుగా వెలుగుతున్న నందా దీపం విశిష్టత..
- అఖండ జ్యోతి గుర్తింపు ద్వారా గ్రామ ఆధ్యాత్మిక వైభవం మరింత వెలుగులోకి



**బలగం టీవీ, గంభీరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళు క్యుల కాలం నుండి సుమారు 700-- సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం) భక్తి పరంపరను ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు.జ్యోతి నిర్వహణలో గ్రామ ప్రజల పాత్ర అత్యంత కీలకం. ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతగా ఇంధనం సమకూర్చుతూ, దీపం ఎప్పటికీ ఆరిపోకుండా సంరక్షించడం ఒక సామూహిక భక్తి ఉద్యమంలా కొనసాగుతోంది. పండుగలు, ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ఈ జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది.గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది.
ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా. చింతపట్ల వేంకటా చారి మరియు డా. టి.వి. అశోక్ కుమార్ తిరునగరి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేశారు .ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని, భవిష్యత్తులో ఈ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రభుత్వం చేస్తున్న లైసెన్స్ పునరుద్ధరణ ఆలస్యంపై వినోద్ కుమార్ ఆందోళన



**బలగం టీవీ, గంభీరావుపేట :** సిరిసిల్లలోని భారత రాష్ట్ర సమితి కార్యాల యంలో జరిగిన ప్రెస్ మీట్‌లో పార్టీ సీనియర్ నాయకులు బి. వినోద్ కుమార్ మాట్లాడారు. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (CESS) లైసెన్స్ పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలస్యంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. CESS లైసెన్స్ గడువు ముగింపు. సిరిసిల్ల సెస్ (జజుబూ) లైసెన్స్ మార్చి 31తో ముగిసిందని, ప్రభుత్వం ఇప్పటివరకు దానిని పునరుద్ధరించకపోవడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల్లో గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెస్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ఎన్పీడీసీఎల్ (చీూణజూ) సీఎండీ వరుణ్ రెడ్డి ఇటీవల సిరిసిల్లకు వచ్చి వెళ్లడాన్ని ప్రస్తావిస్తూ, సెస్‌ను ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేసే కుట్ర జరుగుతోందా అని ప్రశ్నించారు. సెస్ (జజుబూ) చారిత్రక ప్రాముఖ్యత సుమారు 56 ఏళ్ల క్రితం ఈ ప్రాంత వెనుకబాటుతనాన్ని గమనించి, పెద్దల కృషివల్ల సెస్ ఏర్పడిందని గుర్తుచేశారు. నాడు ఇతర ప్రాంతాల్లో కరెంట్ లేని సమయంలో కూడా సెస్ ద్వారా ఇక్కడి పవర్‌లూమ్ (నేత) పరిశ్రమకు, వ్యవసా యానికి విద్యుత్ అందించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడిందని వివరించారు. రాజకీయ కుట్రలను తిప్పికొట్టడం సెస్‌లో అవినీతి లేదా నష్టాలు ఉన్నాయనే ఆరోపణలను ఆయన ఖండించారు. పైగా రాష్ట్ర ప్రభుత్వమే సెస్‌కు సుమారు 700 కోట్ల రూపాయల బకాయిలు పడిందని వెల్లడించారు. గతంలో చంద్రబాబు నాయుడు, వై.ఎస్. రాజశేఖర రెడ్డి, కేసీఆర్ వంటి ముఖ్యమంత్రులు సెస్‌ను రద్దు చేయాలని చూసినా, చివరికి దాని ప్రాము ఖ్యతను గుర్తించి కొనసాగించారని గుర్తు చేశారు. విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్ర మార్క, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు తక్షణమే స్పందించి సెస్ లైసెన్స్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సెస్‌ను కాపాడుకోవడానికి అవసరమైతే అందరూ కలిసి ఒక జేఏసీ (జీూజ) గా ఏర్పడి పోరాడాలని పిలుపునిచ్చారు.

# సెస్‌ను ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేయడం దుర్మార్గం..

### - కేటీఆర్ మీద కోపంతోనే ప్రభుత్వ కక్షసాధింపు: సెస్ డైరెక్టర్ నారాయణ రావు



**బలగం టీవీ, గంభీరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల ఆస్తి, దశాబ్దాల చరిత్ర కలిగిన సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్)ను ప్రభుత్వం బల వంతంగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కం పెనీ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్)లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మం డల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల బీఆర్ఎస్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు పార్టీ శ్రేణులు నల్ల బట్టలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, లైసెన్స్ రెన్యువల్ చేయకుండా సెస్‌ను విలీనం చేయాలని చూడటం మొండి వైఖరికి నిదర్శనమన్నారు. 1970లో దివంగత నేత చిన్నమనేని రాజేశ్వరరావు కృషితో ఏర్పడిన సెస్, వెనుకబడిన సిరిసిల్ల ప్రాంత రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తూ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ డిస్కంలు రూ. 72 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయాయని, కానీ సెస్ మాత్రం లాభాల్లో కొనసాగుతోందని అన్నారు.420 మందితో మొదలై ప్రస్తుతం 3,51,772 మందికి చేరిందని,సంస్థకు రూ. 252.59 కోట్ల ఆస్తులు, రూ. 6.32 కోట్ల వాటా ధనం ఉందని అన్నారు.ప్రభుత్వం నుండి సెస్‌కు రూ.780కోట్లు రావాల్సి ఉండగా, సెస్ చెల్లిం చాల్సిన బాకీలు రూ. 600 కోట్లు మాత్రమే అని, ఆ బకాయిలు చెల్లిస్తే సెస్ రూ. 180 కోట్ల నికర లాభంతో ఉంటుందని స్పష్టం చేశారు.ఎన్పీడీసీఎల్ పరిధిలో ట్రాన్స్‌ఫా ర్మర్ కాలిపోతే బాగు చేయడానికి నాలుగు రోజులు పడుతుందని, కానీ సెస్‌లో కేవలం 24 గంటల్లోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విలీనం వల్ల రైతులపై అదనపు భారం పడటంతో పాటు సాగు నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందని ఆం దోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సెస్ పాలకవర్గంపై ఉన్న రాజకీయ కోపంతోనే ప్రభుత్వం ఈ విలీన నిర్ణయం తీసుకుందని అన్నారు .ప్రభుత్వం వెంటనే విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో గ్రామగ్రామాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన రాజు, పట్టణాధ్యక్షుడు వెంకట్ యాదవ్, నాయకులు ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజా నర్సు, లింగం యాదవ్, శ్రీమతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపులో పారదర్శకతకు మన ఇసుక వాహనం అమలు

### -అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల,** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు.మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, అప్లికేషన్ డౌన్లోడ్, ఆన్లైన్ లో అనుమతులు జారీ తది తర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పాలన అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని అన్నారు . ఇసుక కోసం ఆన్లైన్ లో బుకింగ్ చేసుకునే విషయమై రెవెన్యూ అధికారులు సహాయం అందిస్తారని అన్నారు .మావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాదితులను కాపాడితే రహ్‌వీర్ పథకం ద్వారా రూ.25 వేల పారితోషికం: జిల్లా ఎస్పీ.




**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల జిల్లా..** రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్ వీర్ పథకం" ద్వారా రూ.25,000/- నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పోలీస్ కేసులు ఉండొచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం "రహ్ వీర్ పథకం"ను అమలు చేస్తోందని తెలిపారు.ఈపథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.

## రోడ్డు ప్రమాద బాధితులను కాపాడండి

### రూ. 25,000 నగదు బహుమతి పొందండి..

### -ఎస్పీ మహేష్ బి.గితే



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు తక్షణ సహాయం అందించి, వారిని ఆసుపత్రికి చేర్చే బాధ్యతగల పౌరులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రహ్ వీర్ పథకం ప్రవేశపెట్టిందని, పథకం ద్వారా బాధితుల ప్రాణాలు కాపాడిన వారికి రూ. 25,000 నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రం అందచేస్తామని ఎస్పీ మహేష్ బి.గితే గురువారం ఓ ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంటను "గోల్డెన్ అవర్" గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు సరైన వైద్యం అందితే 80% వరకు ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా వేల సంఖ్యలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో, కేవలం సమయానికి సహాయం అందకనే ఎంతో మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది పౌరులు పోలీస్ కేసులు, కోర్టుల చుట్టూ తిరగాలనే భయంతో ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని, ఆ భయాలను తొలగించడమే ఈ పథకం ఉద్దేశమని అన్నారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించాలని లేదా బాధితులను సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని కోరారు. ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించి, ఈ ప్రాణదాతల యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## అగ్రహారం జోడు హనుమాన్ ఆలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**బలగం టీవీ,వేములవాడ:** చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ జోడు హనుమాన్ దేవాలయాన్ని గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఆది శ్రీనివాస్ కి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.అనంతరం అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి





ఎల్లారెడ్డిపేట బలగం తేదీ ఏప్రిల్ 2
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి గ్రామంలో హనుమంతుని ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో పెట్టుకొని ఊరేగించారు భక్తులు ఆటపాటలతో నృత్యం చేశారు ఆలయంలో అబిషేకం చందనం పెట్టుట ఇతర పూజ కార్యక్రమాలను నవీన్ చారి శివశాస్త్రిలు పూర్తి చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ లద్దునూరి హనుమాన్లు నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి మేతె లక్ష్మారెడ్డి భక్తులు పాల్గొన్నారు

## అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులుస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక ఒడిశా : గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా







హైదరాబాద్, ఏప్రిల్ 02, 2026: ఒడిశా రాష్ట్రం ఘన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. లోక్‌భవన్ దర్బార్ హాల్ లో గురువారం 'ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగ ంగా ఒడిశా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహి ంచారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న ఒడిశా ప్రజలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి గవర్నర్‌ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. గవర్నర్ మాట్లాడుతూ, ఒడిశా భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు.పూరిజగన్నాథ స్వామి క్షేత్రం, రథయాత్ర మహోత్సవం ప్రపంచ వ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు.ప్రాచీన కళింగ సామ్రాజ్య వైభవాన్ని ప్రస్తావిస్తూ, కళింగ భూమి ధైర్యం, పరాక్రమానికి ప్రతీక అని పేర్కొన్నారు. కళింగ యుద్ధం భారత చరిత్రలో కీలక మ లుపు తిప్పిం దని, ఆ తర్వాత అశోకుడు శాంతి మార్గాన్ని అవలంబిం చ డం ద్వారా ప్రపంచానికి మానవతా సందేశం అందించాడని గుర్తుచేశారు. కోణార్క సూర్య దేవాలయం, చిలికా సరస్సు వంటి ప్రఖ్యాత ప్రదేశాలు ఒడిశా ప్రత్యేకతను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ఒడిస్సీ నృత్యం, ఇకట్ వస్త్రాలు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు.ఒడిశా ప్రజల ఇతరులతో కలిసి పోయే గుణం, ఆతిథ్య స్వభావం ప్రశంసనీయమని గవర్నర్ అన్నారు.ఒడిశా రాష్ట్రం దేశ వికాసంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గవర్నర్ సందేశం అనంతరం నిర్వహించినఒడిశాసాంస్కృతికప్రదర్శనలు ఆకట్టుకున్నా యి.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, జైళ్ల శాఖ డీజీ (ప్రిజన్స్) సౌమ్య మిశ్రా, సంయుక్త కార్యదర్శి కె. శశికిరణాచారి, ఒడిశాప్రతినిధులు,లోక్‌భవన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సెస్ లైసెన్స్‌ను వెంటనే పునరుద్ధరించాలి

- విలీనం చేసే కుట్రలను సహించేది లేదు
- రాష్ట్ర ప్రభుత్వమే రూ. 700 కోట్లు బకాయి పడింది
- బీఆర్ఎస్ నేత బి. వినోద్ కుమార్




బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:
జిల్లాకు తలమానికంగా ఉన్న సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్)మనుగడను కాపాడాలని, వెంటనే దాని లైసెన్స్‌ను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి. వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ మార్చి 31తో సెస్ లైసెన్స్ గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం జిల్లా ప్రజలను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెస్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సిరిసిల్లలో పర్యటించడం సెస్‌ను ఎన్‌పీడీసీఎల్‌లో విలీనం చేసే కుట్ర ఏదైనా జరుగుతోందా అని పశ్నించారు. 56 ఏళ్ల చరిత్ర గల ఈ సహకార సంస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సెస్‌లో అవినీతి, నష్టాలు ఉన్నాయనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వమే సెస్‌కు సుమారు 700 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందని,ఆ నిధులను వెంటనే విడుదల చేస్తే సంస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు .గతంలో ఎందరో ముఖ్యమంత్రులు సెస్‌ను రద్దు చేయాలని చూసినా, ఇక్కడి నేత పరిశ్రమకు, వ్యవసాయానికి ఇది చేస్తున్న మేలును గుర్తించి వెనక్కి తగ్గారని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సెస్‌ను కాపాడుకోవడానికి అవసరమైతే రాజకీయాలకు అతీతంగా జేఏసీగా ఏర్పడి పోరాడతామని అన్నారు .ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మడ లక్ష్మీనరసింహారావు, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తా

- ఇల్లంతకుంట సర్పంచ్ యం. రాజు
- ఇల్లంతకుంట లో ఘనంగా 99 రోజుల ప్రజా పాలన గ్రామ సభ





బలగం, టీవీ ఇల్లంతకుంట
ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వీ.రాజు పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ పరిమళ దేవి, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ హాజరై గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వాటి అమలు విధానంపై అధికారులు ప్రజలకు వివరించారు.గ్రామ సభలో ప్రజలు పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల పథకాలు, రైతు సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను కూడా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రెవెన్యూ సంబంధిత భూమి సమస్యలు, పాస్‌బుక్‌లు, సర్వే అంశాలపై కూడా ప్రజలు తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మానకొండూరు శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లంతకుంట గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులతో గ్రామంలో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని ఇక ముందు కూడా ఎమ్మెల్యే సహ కారంతో ఇల్లంతకుంట గ్రామ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత–మహేష్, రేగుల కార్తీక్, ఎర్రోజు దీపిక–రవితేజ, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, రాకం సుమన్, కొట్టే ప్రమీల–వెంకటి, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన ఎల్లవ్వ–దేవయ్య, కునబోయిన రఘు, జీపీవో కవిత, కార్యదర్శి చంద్రశేఖర్, మండల స్థాయి అధికారులు, సెస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయానికి కోడెలు సమర్పించే భక్తులకు ఈవోవిజ్ఞప్తి

రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు కోడెలను తీసుకువస్తున్నారు. అయితే భక్తులు కోడెలను తీసుకువచ్చేటప్పుడు అవి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని ఆలయ ఈవో రమాదేవి గారు, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది భక్తులకు విజ్ఞప్తి చేశారు.ఇటీవల కొంతమంది భక్తులు పాలు ఇంకా మానని చిన్న కోడెలను, చాలా చిన్న వయసులో ఉన్న కోడెలను లేదా ఆరోగ్యం బాగా లేని కోడెలను దూర ప్రాంతాల నుండి వాహనాల్లో తీసుకువస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ కోడెలను కార్లకు కట్టేసి లేదా సరైన జాగ్రత్తలు లేకుండా తీసుకురావడం వల్ల కొన్ని కోడెలకు గాయాలు అవుతున్నాయని, అలాగే ప్రయాణ సమయంలో సరైన ఆహారం, నీరు అందక ఆలయానికి చేరుకునే సమయానికి అవి బలహీనంగా మారుతున్నాయని పేర్కొన్నారు.అలాగే ఆలయం వద్ద ఆ కోడెలను స్వీకరించలేని పరిస్థితుల్లో కొంతమంది భక్తులు వాటిని ఆలయ పరిసరాల్లోనే విడిచి పెట్టి వెళుతున్నారని తెలిపారు. అలా విడిచిపెట్టిన కోడెలను ఆలయ గోశాలకు తరలిస్తున్నప్పటికీ, వాటిలో కొన్ని అనారోగ్యంతో మృతి చెందుతున్నాయని, దీనివల్ల ఆలయానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని ఈవో వివరించారు.అందువల్ల భక్తులు స్వామివారికి ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని సూచించారు.ఇంకా భక్తుల సౌకర్యార్థం ఆలయంలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు ఆలయ ప్రచార శాఖలో రూ. 2,116 నుండి తమకు తోచినంత విరాళం చెల్లించి అధికారిక రసీదు తీసుకుని గోశాలకు వెళితే, అక్కడి నుంచే కోడెను అందజేస్తామని చెప్పారు. ఇలా చేస్తే భక్తులు ఇంటి దగ్గర నుంచి కోడె కొనుక్కొని తీసుకురావాల్సిన అవసరం లేకుండా స్వామివారికి మొక్కులు సులభంగా చెల్లించుకోవచ్చని తెలిపారు.

## తిప్పాపురం గోశాలలో ఈవో ఆకస్మిక తనిఖీ

### -నిర్లక్ష్యం వహిస్తే చర్యలు-ఈవో రమాదేవి

బలగం టీవీ,వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిప్పాపురం గోశాలను ఆలయ ఈవో రమాదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోశాల నిర్వహణ, కోడెల సంరక్షణ మరియు వాటికి అందుతున్న ఆహార నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గోశాలకు కొత్తగా వచ్చిన హెరిటేజ్ బైపాస్ క్యాటిల్ ఫీడ్ లోడ్‌ను ఈవో నిశితంగా పరిశీలించారు. ఆహారం నాణ్యతగా ఉందా? పశువుల ఆరోగ్యంపై అది ఎలాంటి ప్రభావం చూపుతోంది? అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈవో రమా దేవి మాట్లాడుతూ.. రాజన్న కోడెల సంరక్షణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. "కోడెలకు అందించే ఆహారం విషయంలో గానీ, షెడ్ల పరిశుభ్రత విషయంలో గానీ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం గోశాలలోని షెడ్లను, పశువుల తాగునీటి వసతులను పరిశీలించారు. గోశాల నుంచి వచ్చే పెండను వృథా చేయకుండా, దాని ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న తీరును ఈవో అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ హితంగా గోశాల వ్యర్థాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోశాల పరివేక్షకులు విజయ్, జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి మరియు ఇతర గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని వ్యాఖ్యనించారు. గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా ? చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. 2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని, దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే ' అని వెల్లడించడం మీ కళ్ళకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడిన దాన్ని సమర్థించకపోగా ఉల్టా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డాడని హరీష్‌రావు విమరించారు.

# అర్హులైన ప్రతి వ్యక్తి కి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తా

- ఇల్లంతకుంట సర్పంచ్ యం. రాజు
- ఇల్లంతకుంట లో ఘనంగా 99 రోజుల ప్రజా పాలన గ్రామ సభ







బలగం, టీవీ ఇల్లంతకుంట
ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వీ.రాజు పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ పరిమళ దేవి, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ హాజరై గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వాటి అమలు విధానంపై అధికారులు ప్రజలకు వివరించారు.గ్రామ సభలో ప్రజలు పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల పథకాలు, రైతు సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను కూడా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రెవెన్యూ సంబంధిత భూమి సమస్యలు, పాస్‌బుక్‌లు, సర్వే అంశాలపై కూడా ప్రజలు తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మానకొండూరు శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లంతకుంట గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులతో గ్రామంలో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని ఇక ముందు కూడా ఎమ్మెల్యే సహకారంతో ఇల్లంతకుంట గ్రామ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత–మహేష్, రేగుల కార్తీక్, ఎర్రోజు దీపిక–రవితేజ, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, రాకం సుమన్, కొట్టే ప్రమీల–వెంకటి, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన ఎల్లవ్వ–దేవయ్య, కునబోయిన రఘు, జీపీవో కవిత, కార్యదర్శి చంద్రశేఖర్, మండల స్థాయి అధికారులు, సెస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరకట్నం హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు

- నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.
- నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపిలను,కోర్ట్ కానిస్టేబుల్లను అభినందించిన జిల్లా ఎస్పీ.



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** రుద్రంగి పోలీస్ స్టేషన్ లో నమోదైన వరకట్నం వేధింపు హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు విధించినట్లు గురువారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ గారు తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.వివరాల మేరకు రుద్రంగి గ్రామానికి చెందిన ఏనుగందుల రాజయ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కుమార్తె హేమలత (పద్మ)ను అదే గ్రామానికి చెందిన సింగారపు జనార్ధన్‌కు కట్నాలు, కానుకలు ఇచ్చి వివాహం చేశారు. అయితే, వివాహం జరిగిన కొద్ది రోజుల తరువాత అదనపు కట్నం తీసుకురావాలని భర్త సింగారపు జనార్ధన్, ఆడపడుచు సింగారపు శారద, మేనల్లుడు తెడ్డు సాగర్, అలాగే జనార్ధన్ అన్న కుమార్తె సింగారపు దివ్య కలిసి హేమలతను వేధించడం ప్రారంభించారు.ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా, ఇకపై హేమలతను బాగా చూసుకుంటానని జనార్ధన్ హామీ ఇచ్చి, ఆమెను తిరిగి తనతో కాపురానికి తీసుకెళ్లాడు.తేదీ 3-4-2018 రోజున మళ్ళీ అదనపు వరకట్నం తీసుకొని రావాలని వేధించినడు,అట్టి విషయంలో గొడవ జరుగగా పై నాలుగురు కలిసి హేమలతను కొట్టి చంపాలనే ఉద్దేశంతో రోకలి బండతో తల పైన కొట్టి చంపినారు.ఇట్టి కేసు లొ మృతురాలు యొక్క తమ్ముడు అయినా ఏనుగుందుల సతీష్ పిర్యాదు మేరకు అప్పటి రుద్రంగి ఎస్.ఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసినారు, ఇట్టి కేసు లొ అప్పటి డిఎస్పీ వెంకటరమణ కోర్ట్ లొ ఛార్జిషిట్ దాకాలు చేయగా, ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పెంట శ్రీనివాస్ వాదించగా చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, జమీ ూ× రవీందర్ నాయడు ఆధ్వర్యంలో కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్ లు కోర్ట్ లో 19 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా కేసు పూర్వ పరాలు పరిశీలిచిన తరువాత సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ గారు నిందుతులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి 2000/- రూపాయలు జరినామా విధించారు.ఇట్టి కేసు లొ ూ4 అయినట్టు వంటి సింగరపు దివ్య మైనర్ కావడం వలన ఆమె పైన కేసు ప్రస్తుతం జూవినల్ కోర్ట్ లో నడుస్తున్నది. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీలు పెంట శ్రీనివాస్, చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, జమీ ూ× రవీందర్ నాయడు,కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్ లు అప్పటి పోలీస్ అధికారులు ఎస్.ఐ మరియు డిఎస్పీ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## నా పేరు చెప్పి కబ్జాలు, అక్రమ దందాలు చేస్తే ఫిర్యాదు చేయండి

- పైరవీకారులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అనుమానమొస్తే ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారమివ్వండి
- కరీంనగర్ ప్రజలకు

కేంద్ర మంత్రి

బండి సంజయ్ సూచన



**బలగం టీవీ,వేములవాడ:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే... వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

## యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి

**హైదరాబాద్,ఏప్రిల్2:** మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి గ్యాంగ్ ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయి. స్థానికంగా ఉంటున్న వారి పట్ల ఈ గ్యాంగ్ అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు దాడులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తోంది. తాజాగా మరోసారి రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్ ఓయువకుడిపై విచాక్షణారహితంగా దాడి చేసింది. శాస్త్రీపురంలో ఫహాద్ అనే యువకుడిపై కత్తులు, రాడ్స్‌తో దాడి చేసింది గంజాయి బ్యాచ్. తీవ్రంగా గాయపడిన ఫహాద్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పాతకక్షల నేపథ్యంలో ఫహాద్‌పై ఈ గ్యాంగ్ దాడి చేసినట్లు తెలుస్తోంది. షానవాజ్, షాబాజ్‌తో పాటు మరో ముగ్గురు దాడి చేసినట్లు పోలీస్ స్టేషన్‌లో యువకుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

### అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్,ఏప్రిల్2 :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రత లను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభు త్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

# తెలంగాణ సంక్షేమం దేశానికే రోల్ మోడల్..

- త్వరలో రేషన్ కార్డుదారులందరికీ రూ. 5 లక్షల జీవిత బీమా
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్రంలోనే ప్రథమ స్థానం..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని, తెలంగాణ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం లో గ్రామ సభ, వేములవాడ పట్టణంలోని 5వార్డులో వార్డు సభ లు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద పలు యంత్రాలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించి,రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో లక్షల జీవిత బీమా కల్పించనున్నామని అన్నారు . రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని ,రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని షన్ కార్డుల జారీ నిరంతర ప్రకియ అని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని,దేశంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని అన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,చెక్కపల్లి-వట్టేముల రోడ్డు నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేసి పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని అన్నారు..రూ. 6కోట్లతో భీమేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేశామని,ములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.రాజన్న ఆలయం నుంచి తిప్పాపూర్ బస్సు స్టాండ్ బరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతు న్నాయని, కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో ప్రథమ స్థానంలో ఉన్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 1303 ఇండ్లు పూర్తి చేసి రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు . జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామని అన్నారు .రైతు రుణమాఫీ కింద 46,492 మంది రైతులకు రూ. 370 కోట్లు చేసిందని,నూతన రేషన్ కార్డులు 21,829 మంజూరు చేశామని తెలిపారు. 1,03,537 కుటుంబాలకు ఇప్పటిదాకా రూ. 500 లకే.... 1,76,947 సిలిండర్లు పంపిణీ చేసామని,గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు,హొఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిందని అన్నారు .జిల్లాలోని పలు రెసిడెన్షియల్ విద్యాలయాలకు ఇటీవల గీజర్లు అందించామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు, తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టళ్లకు 20 ఫ్రీజర్లు పంపిణీ చేశామని అన్నారు . దీంతో విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు, పాలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని అన్నారు . అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలకు తాను, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, మండల అధికారులు తనిఖీ చేస్తున్నారని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత, ఆవరణ పరిశీలిస్తున్నారని తెలిపారు.

**ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం..** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వంగ హారిక ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాగా, గృహ ప్రవేశ వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారుకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ రాధాభాయ్,హొఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, జిల్లా పంచాయతి అధికారి షర్ఫుద్దీన్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, చెక్కపెల్లి సర్పంచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**బలగం టీవీ,వేములవాడ:** ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం,

ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నుండి మన గ్రామ ప్రజల ఆశీర్వాదం తో మన గ్రామానికి (ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక లో) మనం చేసిన పనులను గుర్తుచేస్కుంటూ ఇందిరమ్మ ఇండ్లు అరుగురికి, 43 కళ్యాణలక్ష్మి చెక్కులు, 32 షిఎంఆర్ఎఫ్ చెక్కులు, 3 LOCలు, నూతన తెల్ల రేషన్ కార్డులు 195, దీనితో పాటు కుటుంబం లో వున్నా వారితో పాటు 600 నూతన పేర్లు నమోదు.గృహ జ్యోతి పథకం కింద 1523 కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు. చేయూత పథకం కిందట గ్రామంలో 954 మందికి లబ్ది పొందుతున్నారు.మహిళా సంఘాలకు ప్రభుత్వం ఏర్పాట్టినప్పటి నుండి వడ్డీ లేని ఋణలు అందిస్తున్న ప్రజా ప్రభుత్వం.చేనేత భీమా పథకం కింద ఇద్దరికీ 5 లక్షల చొప్పున ఇద్దరికీ ఇచ్చిన ప్రజా ప్రభుత్వం,గ్రామంలో కొత్త మూడు బోర్ పంపు మోటార్లు హనుమాన్ దేవాలయం వద్ద, అంబా భవాని ఆలయం వద్ద, ప్రగతి భవనం వద్ద, వాటితో పాటు చేతి బోర్ లో కొత్తగా పంపు మోటార్ లు 1వ వార్డులో అంగన్వాడీ వద్ద, ఒర్రెల బోర్, 2వ వార్డు లో వేముల శ్రీనివాస్ ఇంటి వద్ద, 3వ వార్డులో దిడ్డి శ్రీనివాస్ ఇంటి వద్ద, కొండి సంపత్ ఇంటి వద్ద, 4వ వార్డులో నాలుగు మోటార్లు, సారయ్య ఇంటి వద్ద , కొండి లక్ష్మి ఇంటి వద్ద, బండి రాములు ఇంటి వద్ద, అలువలా శ్రీనివాస్ ఇంటి వద్ద, అలాగే మన గ్రామం లో వున్నా ట్రైబల్ వెలఫర్ హాస్టల్ లో కొత్త బోర్ పంపు మోటార్, తో పాటు స్మశాన వాటిక వద్ద చాలా సార్లు త్రీ కోడ్ వైర్ ఎవరో ఎత్తుకపోయినపుడు వాళ్ళ ఇప్పటికే 6సార్లు వేయడం జరిగింది,గ్రామ మహిళాల కోసం మన కండ్ల ముందే 10 లక్షల రూపాయలతో మహిళా భవనం పని మొదలు, అలాగే పొదుపు సంఘ సభ్యులకు 216 సభ్యులకు ఇందిరమ్మా చీరాల పంపిణి చేయడం జరిగింది, ఇంకా మన గ్రామం లోని ప్రజలకి రాలేదు కావున మేము కూడా ప్రభుత్వ దృష్టికి తీస్కొని వెళ్లడం జరిగింది,3వ వార్డులో బిట్ల లత ఇంటి నుండి రాయిని రేణుక ఇంటి వరకు 2,10 లక్షల పది వేల రూపాయలతో డ్రైనేజి నిర్మాణం పూర్తి చేయడం జరిగింది,మన మండలం లో ఎక్కడ కూడా లేని విధంగా ఇప్పటికే వీధి దీపలు 40వాట్స్ లైట్స్ తో 5,6 వార్డులలో వేయడం జరుగుతుంది, అలాగే విధి దీపలు ఎక్కడ ఎక్కడినైనా పాడైపోతే అక్కడ కూడా 40 వాట్స్ లైట్స్ తో మన గ్రామానికి ఏలాంటి అపాయం జరగకుండా వెలుతురు ఉండాలని సమయ స్పూర్తితో అభివృద్ధి చేసుకుందాం,ఇప్పటికే మన గ్రామంలో 3 హైమస్ లైట్స్ వేసినాము, 4వ వార్డులో బొడ్రాయి వద్ద, 1వ వార్డులో గోవిందు నాగయ్య ఇంటి వద్ద, మోర సుదర్శన్ ఇంటి వద్ద హైమస్ లైట్స్ వేయడం జరిగింది,మా ప్రజల ఆశీర్వాదం తో ఇప్పటికే 4వ వార్డులో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు వేయడం జరిగింది, రానున్న రోజుల్లో కూడా 4వ వార్డులో ఇన్ని రోజులు ఎం జరిగిందో మనకు అవసరం లేదు, కానీ ఇప్పుడు అని విధాలుగా అభివృద్ధి చేసి చూపెట్టే బాధ్యత మన అందరిపై వుంది,మన గ్రామ పంచాయతీ కి కొత్త కలర్ వేషం, కానీ ఇంకా అలంకరణ చేసి, చెట్లు పెట్టాలి,మన గ్రామం లో తిరిగే చెత్త టాక్టర్ ట్రాలీ చిన్నగా ఉండడం వలన, పెద్ద ట్రాలీ కూడా చేపియడం జరిగింది,అంగన్వాడీ కేంద్రం ఇప్పటికి ఒకటే వుంది, మనకు ఇంకా రెండు కావాలని ప్రభుత్వ దృష్టికి తీస్కొని వెళ్లడం జరిగింది, మహిళల పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ తెప్ప మన గ్రామం లో రెండు కావాలని కూడా ప్రభుత్వ దృష్టిలో పెట్టడం జరిగింది, అందులో ఒకటి, ఇన్ని రోజులు మనం వేసుకున్నాం ఇక్కడే పక్కన వున్నా గోదాముల దగ్గర బతుకమ్మ తెప్ప చేసుకుందాం, మరొకటి 5,6 వ వార్డు ప్రజలకు సంబందించిన కూడా వేసే బాధ్యత మన అందరిపై వుంది.మా అన్న తమ్ముల కోసం యూత్ బిల్డింగ్ మంజూరు చేసే బాధ్యత కూడా మనదే..5,6 వార్డులలో డ్రైనేజీ ప్రాబ్లమ్ బాగా వున్నందునా దానికి శాశ్వతంగా ప్రణాళిక రూపొందిచ్చాలి, అలాగే అతి త్వరలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం జరుగుతుంది, అలాగే గ్రామం లో నీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ నీళ్లు రాని సమయంలో మిషన్ భగీరథ ట్యాంకుల పైకి నీరు పైకి ఎక్కించి గ్రామం లో నీటి సమస్య లేని గ్రామంగా చూడటమే మన లక్ష్యం అని వివరించి చెప్పిన సర్పంచ్ గడ్డం రచన మధుకర్ చోటు గారితో పాటు ఇట్టి గ్రామ సభ కు అతిధి గా విచ్చేసిన సుష్మ, కార్యదర్శి మాస శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఒడ్డెపెల్లి రమ, గౌడ లక్ష్మి, రాగుల రోజా, కొండ భరత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, యూత్ సామల లాస్య, పొదుపు సంఘాల అధ్యక్షురాలు కుచన రేఖ తో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# ముగ్గురు అంతర్ జిల్లా దొంగలు అరెస్టు చేసి రిమాండ్ తరలింపు



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** నింధితులపై సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల జిల్లాలో పలు కేసులు.02 తులాల బంగారు ఆభరణాలు, మరియు 11 తులాల వెండి అభరణాలు స్వాధీనం. వివరాలు వెల్లడించిన రూరల్ సి.ఐ నాగేశ్వరరావు. నిందుతుల వివరాలు. 1) మహమ్మద్ అజ్గర్ పాషా, తండ్రి సలీం, వయసు 21,గ్రామం జోగాపూర్ మండలం చందుర్తి.2) పిట్టల అరవింద్, తండ్రి అంజయ్య, వయసు 20,గ్రామం సనుగుల, మండలం చందుర్తి. 3). సామల బాలకిషన్ తండ్రి దేవయ్య వయసు 20,గ్రామం సుభాష్ నగర్, మండలం వేములవాడఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండలం తాడూరి గ్రామానికి చెందిన సాసాల లక్ష్మి అనే మహిళ తన ఇంటికి తాళం వేసి తన కూతురు వద్దకువెళ్లగా తేదీ:-30-03-2026 న తెల్లవారు జామున ఎవరో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న సుమారు 02 తులాల బంగారు,11 తులాల వెండి ఆభరణాలు,03వేల నగదును ఎత్తుకొని పొగ సాసాల లక్ష్మి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఎస్.ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నిందుతుల చందుర్తి మండలం జోగపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అజ్గర్ పాషా ఖస్త్రవ 21, చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన పిట్టల రవీందర్ ఖస్త్రవ 20, వేములవాడ మండలం సుభాష్ నగర్ కి చెందిన సామల బాలకిషన్ ఖస్త్రవ 20 లుగా గుర్తించి మండపెల్లి గ్రామ శివారులో పట్టుకొని విచారించగా వారి వద్ద దొంగిలించి 02 తులాల బంగారు ఆభరణాలు, మరియు 11 తులాల వెండి అభరణాలను స్వాధీన పర్చుకొని ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు.నిందితులపై వివిధ జిల్లాలో నమోదైన కేసులు... 1.మహమ్మద్ అజ్గర్ పాషా సిరిసిల్ల జిల్లలో 21 దొంగతనం కేసులలో నిందితుడు. 2.పిట్ల అరవింద్ కరీంనగర్, జగిత్యాల,సిరిసిల్ల 08 దొంగతనం కేసులలో నిందుతుడు. 3.బాలకిషన్ పై సిరిసిల్ల, సిద్దిపేట ,జిల్లాలో 06 దొంగతనం కేసులలో నిందుతుడు. చాకచక్యంగా వ్యవహరించి కేసు ఛేదించి దొంగలను పట్టుకున్న తంగళ్ళపల్లి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది అయినా సంపత్, అరవింద్, శ్రీనివాస్ లను అభినందించిన సి.ఐ గారు.

## అదనపు కట్నం కోసం హత్య.. ముగ్గురికి జీవిత ఖైదు..

### -ఎస్పీ మహేష్ బి. గితే

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** అదనపు వరకట్నం కోసం ఆశపడి, అబల ప్రాణాన్ని తీసిన కిరాతకులకు చట్టం కఠిన శిక్ష విధించింది. ఆరేళ్ల క్రితం రుద్రంగిలో సంచలనం సృష్టించిన హేమలత అలియాస్ పద్మ హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ గురువారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించారని ఎస్పీ మహేష్ బి. గితే ఓ ప్రకటనలో తెలిపారు.ఎస్పీ మహేష్ బి.గితే తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగికి చెందిన ఏనుగం దుల రాజయ్య కుమార్తె హేమలతను అదే గ్రామానికి చెందిన సింగారపు జనార్ధన్‌కు ఇచ్చి వివాహం చేశారు. కొంతకాలం సాఫీగానే సాగినా, భర్త జనార్ధన్, ఆడపడుచు శారద, మేనల్లుడు తెడ్డు సాగర్, జనార్ధన్ అన్న కూతురు సింగారపు దివ్య లు ఆదనపు కట్నం కోసం హేమలతను వేధించడం మొదలుపె ట్టారు. పెద్దల సమక్షంలో పంచాయితీలు నిర్వహించి నచ్చజెప్పి నా వారిలో మార్పు రాలేదు. ఈ క్రమంలోనే 2018, ఏప్రిల్ 3న అదనపు కట్నం తేవాల్సిందేనంటూ గొడవకు దిగి, ఆగ్రహంతో హేమలతను రోకలిబండతోతలపైబాది అతిదారుణంగా హతమార్చారు. మృతురాలి సోదరుడు సతీష్ ఫిర్యాదుతో అప్పటి రుద్రంగి ఎస్సై విద్యాసాగర్ కేసు నమోదు చేయగా, అప్పటి డీఎస్పీ వెంకట రమణ పక్కా ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పెంట శ్రీనివాస్ బలమైనవాదనలు వినిపిం చగా, కోర్టు మానిటరింగ్ టీమ్ చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, సీఎంఎస్ఎస్సైరవీందర్ నాయుడు సమన్వ యంతో కానిస్టేబుళ్లు నవీన్, లతీఫ్, శ్రీనివాస్‌లు 19మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టాగా,నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు తలా రూ. 2,000 జరిమానా విధిస్తూ న్యాయ మూర్తి తీర్పునిచ్చారు. కేసులో ఏ4 నిందితురాలైన సింగారపు దివ్య మైనర్ కావడంతో ఆమె విచా రణ జువైనల్ కోర్టులో కొన సాగుతోందని తెలిపారు.పీపీలు పెంట శ్రీనివాస్, చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, సిఎంఎస్‌రవీందర్ నాయుడు, కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్‌లు అప్పటి పోలీస్ అధికారులు ఎస్ఐ మరియు డిఎస్పీ లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

కార్మి కులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## కాళేశ్వరం పేరుతోప్రజాధనం లూటీ

మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు..తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

## అమరావతికి ఆమోదముద్ర

అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

సిల్వర్ ధర కూడా భారీ దిగొచ్చింది. గురువారం కిలో వెండిపై ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైద రాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.2,55,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, కోల్ కతా, ముంబై, బెంగళూరులో మాత్రం కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది.

## చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం

- కొందురు కావాలనే తప్పదోవ పట్టిస్తున్నారు
- బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ వెల్లడి




హైదరాబాద్,ఏప్రిల్2 :చికెన్ రేటు మార్జిన్ విషయంలో చికెన్ రిటైల్ షాపు వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ తెలిపింది. రిటైల్ షాపుల ఆరోపణలపై హైదరాబాద్ సోమాజిగూడాలో గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు రామిరెడ్డి , బాలసుబ్రహ్మణ్యన్ , రాజిరెడ్డి లు మాట్లా డారు. చికెన్ లైవ్ రేట్ తో పాటు రిటైల్ ధరలను పేపర్ ద్వారా ప్రకటనలు ఇస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్లుగా కిలోకు 40 రూపాయలు మార్జిన్ ఇస్తున్నామని , కరోనా సమయంలో కూడా అంతే ఇచ్చామని తెలిపారు. బంద్ లో ఉన్న వ్యాపారులు కిలోకు 30 రూపాయలు అడుగుతున్నారని... తాము 40 ఇస్తున్నామన్నారు. కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్ పై భారం పడకుండా రేటును నిర్ణయిస్తున్నామని తెలిపారు. రిటైల్ వ్యాపారులతో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, వారికి వస్తున్న మార్జిన్ పై వివరించి చెబుతామని అన్నారు. మరోవైపు చికెన్ పై మార్జిన్ పెంచి, న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ చేస్తున్న బంద్ రెండో రోజుకు చేరుకుంది. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రకటిస్తున్న రిటైల్ అసోసియేష్ సభ్యులు.. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచేవరకూ నిరవధిక బంద్పాటిస్తామని హెచ్చరించింది. చికెన్ పై మార్జిన్ ఇవ్వకపోవడం పౌల్ట్రీ కంపెనీల తీరుకు నిరసనగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, గోపి, యాదగిరి, వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల 26 శాతం ఉన్న మార్జిన్ ను పౌల్ట్రీ కంపెనీలు16 శాతానికి తగ్గించాయని, దీనివల్ల చికెన్ షాపుల నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# అమరావతికి మా సంపూర్ణ మద్దతు

- కాళేశ్వరం ప్రాజెక్టుకు పైసా ఇవ్వకున్నా కట్టాం
- తెలంగాణకు 12 ఏళ్లుగా సాయం చేయని కేంద్రం
- రాజ్యసభలో వద్దిరాజు, కెఆర్ సురేశ్ రెడ్డి





న్యూఢిల్లీ,ఏప్రిల్2 : రాజధాని అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు రుణాలతో కాళేశ్వరం కట్టామని వివరించారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా కాళేశ్వరం నిర్మించామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలబెట్టామన్నారు. ప్రాంతాల వారీగా వేరైనా అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. కనీసం చర్చ లేకుండా 7 మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ తరచూ విమర్శలు చేస్తోందని అన్నారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నట్లు మాట్లాడారని సురేశ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం అంటే ఒక డ్యాం.. ప్రాజెక్ట్ మాత్రమే కాదని ఎంపీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని తెలిపారు. పైసా ఇవ్వకపోయినా కాళేశ్వరం కట్టామన్నారు. అయినా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ రూ.లక్ష కోట్లు పోయాయని మాట్లాడారని చెప్పారు. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని.. తెలంగాణ ప్రజలకు కేంద్ర మంత్రి పాటిల్ క్షమాపణ చెప్పాలని ఎంపీ సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో కూలిన రెండు పిల్లర్లను 300 కోట్లతో బాగు చేయవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ

# అమరావతి విజయం రైతులదే



- అధికారంలోకి రాగానే నాలుక మడతేసిన జగన్
- మూడు రాజధానులంటూ రైతులకు హింసలు
- మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెల్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకున్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామని, 2014లో వైకాపా సహా అన్ని పార్టీలు దీనికి అంగీకరించాయన్నారు. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు.

ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయం కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి.

## మన గ్రామం ఆదర్శం.. కావాలి



- సర్పంచ్ గట్టి సుదర్శన్

ములుగు జిల్లా ఏప్రిల్ 2
రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం ములుగు మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సభ జరిగింది.గ్రామ సర్ప ంచ్ గట్టి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లా డుతూ ములుగు జిల్లాలో మన గ్రామ పంచాయతీ అభివృ ద్ధిలో ఆదర్శం కావాలని కోరారు. గ్రామంలోని సీసీరోడ్లు, డ్రైనే జీలుత్రాగునీటి సరఫరా వీధి దీపాలు,మొదలగు వసతులను ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని, తెలిపారు.అనంతరం గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిం చారు. గ్రామానికి సంబంధించి వివిధ పథకాలకు ఎంపికైన లబ్ధిదా రుల జాబితాను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కృష్ణ కాంత్, మండల అధికారులు, వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

- తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

రంగారెడ్డి,ఏప్రిల్2 : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతు న్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

- పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు



సంగారెడ్డి,ఏప్రిల్2 : కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడు తూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ గట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

- రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే
- రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరును ముఖ్యంగా జగన్ వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెర పోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు.అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన తర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజధానిని ఎవరూ మార్చకుండా పార్లమెంట్‌లో చట్టం తెస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

# అమరావతిలో రైతులతో సిఎం చంద్రబాబు భేటీ

**అన్‌స్టాపబుల్ అమరావతి అంటూ ప్రకటన**

**జగన్ మావిగన్ వ్యాఖ్యలపై మండిపాటు**

**శిలాఫలకం వద్ద సాష్టాంగ ప్రణామం**

అమరావతి,ఏప్రిల్2 : అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్దండరాయుని పాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్దండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం,



పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

# అమరావతి బిల్లు ఆమోదంలో రాష్ట్రంలో సంబరాలు

**ఇళ్లముందు దీపాలు వెలగించిన మహిళలు**

**పలుచోట్ల కేక్ కట్ చేసి ఆనందం**

**పంచుకున్న నేతలు**

అమరావతి,ఏప్రిల్2 : మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఇళ్ల ముందు దీపాలు వెలిగించారు. రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన సందర్భంగా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు ఇవ్వాలని ఎక్స్ వేదికగా లోకేశ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని, ఆ ఫొటోను హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని అన్నారు. ఇకపోతే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిందన్న వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అమరావతి రాజధాని గ్రామాల్లో రైతులు, మహిళలు రోడ్ల పైకి వచ్చి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. బాణసంచా కాలుస్తూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. బాపట్ల జిల్లా వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు నక్కా ఆనంద బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖపట్నంలోని గోపాలపట్నంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, కేక్ కట్ చేసి జాతీయ జెండా చేతపట్టి కూటమి నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'నేటితో అమరావతికి పట్టిన గ్రహణం వీడిపోయింది. అమరావతికి పార్లమెంటు సాక్షిగా చట్టబద్ధత వచ్చింది. అందరి సహకారంతో అమరావతి అద్భుత రాజధాని కాబోతుంది' అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, టీడీపీ నేతలు, కార్యకర్తలు.. జగదాంబ జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ.. 'ఉభయ సభల్లో బిల్లు పాస్ కావడమే కాకుండా, రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదలయ్యాక అమరావతి ఉనికిని ఎవరూ ప్రశ్నించలేరు. రాజ్యాంగం, చట్టం పట్ల అవగాహన లేని వాళ్లు మెంటల్ కృష్ణలా మాట్లాడుతున్నారు. ఆనాడు శాసనమండలిలో బిల్లును సెలక్ట్ కమిటీకి పంపిన శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ తీసుకున్న నిర్ణయమే నేటి ఆనందానికి మూలం' అని అన్నారు. ప్రపంచం గర్వించే విధంగా అమరావతి రూపు దిద్దుకోబోతోంది.. మాజీ మంత్రి పీతల సుజాత



మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ ఆనాడు ఢిల్లీ వేదికగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఎలా చాటారో, నేడు చంద్రబాబు అమరావతి ద్వారా ఆంధ్రుల భవిష్యత్తు తరాలకు గర్వకారణంగా నిలిచారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడింది. అమరావతి కోసం పోరాడిన మహిళా రైతులకు, భూములిచ్చిన రైతులకు దేవుడు ఈ రూపంలో న్యాయం చేశారు. సీఎం చంద్రబాబు కల నెరవేరిందని అన్నారు.

# ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్2 : కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## వెలుగుమట్ల కేసులో పోలీసుల దూకుడు

**పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన ఏడుగురి అరెస్ట్**


ఖమ్మం,ఏప్రిల్2 : ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల పేరుతో పేదలను దోచుకున్నారంటూ ఏడుగురిని ఖమ్మం పోలీసులు అరెస్టు చేశారు. భూములు ఇప్పిస్తామంటూ నిరుపేదలను లక్షల్లో మోసం చేశారంటూ బల్లి శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారిని అరెస్టు చేశారు. నిరుపేదల నుంచి ఆ దళారీలు దోచుకున్న డబ్బును రికవరీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నగదు వసూళ్లకు పాల్పడిన వారంతా ఆ సొమ్ముతో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వాహనాలు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేకునేందుకు చట్టపరమైన చర్యలను అధికారులు చేపట్టారు. భూదాన్ భూములు ఇప్పిస్తామంటూ మొత్తం 1,549 మంది నిరుపేదలను దళారీలు మోసగించినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆ నగదు రికవరీ చేసి బాధితులకు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా, ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. రాత్రికి రాత్రే భారీ వాహనాలతో వందల ఇళ్లను కూలగొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ మేరకు అక్కడ పలుమార్లు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, భూదాన్ భూములను పలువురు ఆక్రమించారని స్థానిక మంత్రులు ఆరోపించారు. నిజమైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు చెప్పిన విధంగానే పలువురు లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను అందించారు. అయితే, భూదాన్ భూములను ఇప్పిస్తామని చెప్పి గతంలో పేదల నుంచి నిందితులు లక్షల వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే నిరసన



హైదరాబాద్, ఏప్రిల్ 03: నగరంలో దోమల సమస్యను ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా రంగంలోకి దిగారు. దోమల బాధకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు. అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డు కున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగని సమయంలో కొత్త నిబం ధనలు ఎక్కడివని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దోమల తీవ్రతకు ప్రజ లు హైదరాబాద్ నుంచి పారిపోతున్నారని వ్యాఖ్యానించారు. దీనివల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందనిచెప్పారు. దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి



హైదరాబాద్, ఏప్రిల్ 03: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం నర్సాపూర్స్‌కు చెందిన ఓ కుటుంబం కారులో వెళుతుండగా అదుపు తప్పి చెట్టును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు సోదరులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఐదుగురు గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమరావతి బిల్లు పాస్ కావడం..

**ఎంపిగా ఉండడం నా అదృష్టం: ఎంపి కేశినేని**

అమరావతి,ఏప్రిల్2 : రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందదడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయ వాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెం టులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండ డం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూ టీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని ధన్యవాదాలు తెలిపారు.

## అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

**తెలంగాణకు కేంద్రం మొండి చేయి చూపడం సరికాదు**

**రాజ్యసభలో ఎంపి రేణుకా చౌదరి వ్యాఖ్య**

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాజ్యసభలో వాడివేడిగా చర్చ జరిగింది. గురువారం నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పెట్టరా పేరు అమరావతి.. పిలవరా కమరావతి అని... గతంలోనే మాజీ సీఎం జగన్ కు చెప్పానన్నారు. 12ఏళ్ళ తర్వాత ఈ బిల్లు సభకు



రావడం బాధాకరమని..పాలసీ పెరలాసిస్ కారణంగా ఏపీ 12 ఏళ్ళు నష్టపోయిందని అన్నారు.ఇది అమరావతి రైతుల విజయమ ని..ఎంత వేధించినా రైతుల నిరసన ఆగలేదని అన్నారు. అమరావతికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని రేణుక చౌదరి అన్నారు. విభజన హామీలు 12 ఏళ్ళ పాటు విస్మరించారని.. దుగ్గరాజపట్నం, కడప స్టీల్ ప్లాంట్ ను ముగిసిన అధ్యాయం చేశారని అన్నారు.బిల్లు పెట్టడం కాదు.. సమయానికి అమలు చేసి చూపించాలని అన్నారు. ఏపీ తెలంగాణ మధ్య రూ. లక్షా 47 వెల కోట్ల ఆస్తుల పంపకాలు జరగలేదని అన్నారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు ఆడుకుంటోందన్నారు.తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టుకోలే దని.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదని అన్నారు . రాజకీయ అవసరాల కోసమే ఏపీకి విభజన హామీలు అమలు చేస్తున్నారని.తెలంగాణకు మాత్రంమొండిచెయ్యి చూపిస్తున్నారన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కెసిఆర్

## హనుమత్ జయంతి శుభాకాక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 03: రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హను మాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామ చంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్న తుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాష తో,



ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయా నికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.

## ట్రాఫిక్ జంఝాటంపై పోలీసుల సర్వే

**వ్యక్తిగత వాహనాల వల్లనే రద్దీ**

**గ్రూప్ ప్రయాణాలతో రద్దీ తగ్గుతుందని వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్2 : ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృధా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్, శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-ఎ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

**ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు**




హైదరాబాద్,ఏప్రిల్2 : ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా..? అని మండిపడ్డారు. రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమిషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

balagamtv100@gmail.com

# ఎక్కువ మ్యాచులు ఆడే ఛాన్స్ దక్కుతుందని లక్నోలోకి

టీమిండియా గ్రేట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన సొంతగడ్డ ముంబై ఇండియన్స్ ని వీడి లక్నో సూపర్ జెయింట్స్ తో ఐపీఎల్లో ఆడటంపై స్పందించాడు. అంతకుముందు మెగా వేలానికి ముందు ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో అర్జున్ ని లక్నో తీసుకుంది. దీంతో ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఆయన లక్నో సూపర్ జెయింట్స్ గూటికి చేరాడు. 2021లో ముంబై ఇండియన్స్ ( ద్వారా ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన ఈ యంగ్ ఆల్ రౌండర్, 2025 వరకు అదే ఫ్రాంచైజీలో కొనసాగాడు. అక్కడ అవకాశాలు తక్కువగా రావడంతో ఈ ఏడాది లక్నో టీమ్ ఆయన్ని సొంతం చేసుకుంది. కొత్త టీమ్ తరఫున ఇంకా డెబ్యూ చేయకపోయినప్పటికీ, ముంబై కంటే ఇక్కడ ఎక్కువ మ్యాచులు ఆడే ఛాన్స్ దక్కుతుందని అర్జున్ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. రీసెంట్‌గా ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న అర్జున్ తన కెరీర్ విషయాలను షేర్ చేసుకున్నాడు. ముంబై టీమ్‌లో బౌలింగ్ బాగా చేసినా ఎక్కువ అవకాశాలు రాలేదు కదా అని అడిగిన ప్రశ్నకు ఆయన చాలా మెచ్యూర్డ్‌గా సమాధానం ఇచ్చాడు. "ఎక్కువ మ్యాచులు ఆడాలని ఎవరికి ఉండదు? బెంచ్ మీద కూర్చోవడం ఎవరికీ ఇష్టం ఉంటుంది. కానీ కష్టపడి పని చేయడం, అవకాశం వచ్చినప్పుడు పర్ఫార్మ్ చేయడం మాత్రమే మన చేతుల్లో ఉంటుంది" అని అర్జున్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో హాట్ టాపిక్‌గా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్‌పై అర్జున్ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో గానీ, ఇతర లీగ్స్‌లో గానీ ఇలాంటి రూల్ లేదని ఆయన గుర్తు చేశాడు. "క్రికెట్ అంటే 11 మంది ఆడే ఆట. ఆ 11 మందినే ఎంచుకుని ఆడాలి. వ్యక్తిగతంగా నేను ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌కు వ్యతిరేకం" అంటూ సీనియర్ ప్లేయర్ల వాయిస్‌ను వినిపించాడు. ఈ రూల్ వల్ల ఆల్ రౌండర్లకు వచ్చే ఇబ్బందులను ఆయన పరోక్షంగా ప్రస్తావించాడు. లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ టాప్ ఆర్డర్ చాలా బలంగా ఉన్నప్పటికీ, మిడిల్ ఆర్డర్ కాస్త బలహీనంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో అర్జున్ టెండూల్కర్‌ను నెంబర్ 6, 7 లేదా 8 స్థానాల్లో బ్యాటింగ్‌కు పంపే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్‌లో తన సత్తా చాటడానికి అతడు సిద్ధంగా ఉన్నాడు. టీమ్ మేనేజ్మెంట్ ఏ పొజిషన్ ఇచ్చినా ఆడేందుకు రెడీ అని అర్జున్ తెలిపాడు. తమ టీమ్ మిడిల్ ఆర్డర్ కూడా చాలా పవర్‌ఫుల్ అని, టీ20 ఫార్మాట్‌లో ఎవరైనా ఎవరినైనా ఓడించొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్‌లో లక్నోకు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశాడు. వారసత్వం ఉన్నప్పటికీ తనకంటూ ఒక సపరేట్ గుర్తింపు కోసం అర్జున్ టెండూల్కర్ పోరాడుతున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్స్, కోచ్‌ల గైడెన్స్‌లో ఆయన ఈ సీజన్‌లో ఎలా రాణిస్తారో చూడాలి. ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు లోయర్



ఆర్డర్‌లో మెరుపులు మెరిపిస్తే అర్జున్ కెరీర్ మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అభిషేక్ శర్మ నంబర్ వన్ ఇషాన్ కిషన్ నంబర్ టూ

### టాప్ పది స్థానల్లో నలుగురు భారతీయులు !

### ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల..

అంతర్జాతీయ క్రికెట్ మండలి టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టాప్ రెండు స్థానాలను భారత యువ సంచలనాలు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కైవసం చేసుకున్నారు. అభిషేక్ శర్మ ఏకంగా 875 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోగా.. అగ్రస్థానానికి కేవలం నాలుగు పాయింట్ల దూరంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 871 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇలా ఇద్దరు ఆటగాళ్లు టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వరుసగా తొలి రెండు స్థానాలను ఆక్రమించడం ఇదే తొలిసారి. టాప్ 10 స్థానంలో మొత్తం నలుగురు భారతీయులు ఉండటం మరో విశేషం. యువ సంచలనం తిలక్ వర్మ ఆరో స్థానంలో నిలవగా.. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏడో స్థానంలో కొనసాగుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తున్నారు. టాప్ 20 బ్యాటర్ల జాబితాలో ఇతర దేశాల ఆటగాళ్ల స్థానాల్లో స్వల్ప మార్పులు మాత్రమే చోటుచేసుకున్నాయి. ఇంగ్లండ్ వెటరన్ బ్యాటర్ జోస్ బట్లర్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో ర్యాంకుకు చేరుకోగా, న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సీఫెర్ట్ ఒక స్థానం దిగజారి తొమ్మిదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. ఇటీవలే న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కించుకున్న దక్షిణాఫ్రికా ఆటగాడు కోనర్ ఎస్టర్‌హుజెన్ తన ర్యాంకును అమాంతం మెరుగుపరుచుకున్నాడు. గతంలో టాప్ 100 వెలుపల ఉన్న అతను ఏకంగా 39వ స్థానానికి దూసుకురావడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అదే సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన కివీస్ ఆటగాడు టిమ్ రాబిన్సన్ 32వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగం విషయానికి వస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. భారత అగ్రశ్రేణి స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలవగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అగ్రస్థానంలో ఆధిపత్యం చెలాయిస్తుండగా.. భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విశేషంగా రాణించిన దక్షిణాఫ్రికా బౌలర్లు గెరాల్డ్ కోయెట్జీ, ఒట్నీల్ బార్ట్‌మాన్ లాంటి అద్భుత ఆటగాళ్లు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారీగా ఎగబాకారు. రానున్న ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టీమిండియా ఆటగాళ్లు మూడు విభాగాల్లోనూ సత్తా చాటుతుండటం భారత క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది.



## 515 మిలియన్ల వ్యూయర్షిప్‌తో కొత్త రికార్డు..!




ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ గ్రాండ్ గా మొదలైంది. పది టీమ్‌లతో జరుగుతున్న ఈ టోర్నమెంట్ మొదటి రెండు మ్యాచ్‌లే వ్యూయర్షిప్ పరంగా పాత రికార్డులన్నీ చెరిపేసాయి. బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. కేవలం ఓపెనింగ్ వీకెండ్‌లోనే టీవీ, డిజిటల్ మాధ్యమాల్లో కలిపి ఏకంగా 51.5 కోట్ల మంది ఈ మ్యాచ్‌లను చూశారు. గత సీజన్ మొదటి రెండు మ్యాచ్‌లతో పోలిస్తే వాచ్-టైమ్ పరంగా 26 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం మీద 32.6 బిలియన్ నిమిషాల పాటు ఫ్యాన్స్ ఐపీఎల్ ఫీవర్‌లో మునిగిపోయారు. ఈసారి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ మీద వ్యూయర్షిప్ అదిరిపోయింది. కనెక్టెడ్ టీవీ రీచ్ సుమారు 30 శాతం పెరిగింది. కాంకరెన్సీ (ఒకే సమయంలో చూసేవారు) ఏకంగా 61 శాతం మేర జంప్ అవ్వడం విశేషం. అటు లీనియర్ టెలివిజన్ (సాధారణ టీవీ) రంగంలో కూడా 24 శాతం టీవీఆర్ గ్రోత్ కనిపించింది. ఈ స్టార్ట్ చాలా ఎనర్జీ ఇచ్చిందని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ పేర్కొన్నారు. క్వాలిటీ క్రికెట్ తో పాటు ఫ్యాన్స్‌కు అందిస్తున్న సరికొత్త ఎక్స్‌పీరియన్స్ వల్లే ఈ రిజల్ట్స్ వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సీజన్ సక్సెస్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్నది హిందీ ఫీడ్. రవిచంద్రన్ అశ్విన్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ వంటి మాజీ క్రికెట్ దిగ్గజాలు తమ విశ్లేషణలతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. ఇది సాధారణ వీక్షణను ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్‌గా మార్చేసింది. ఐపీఎల్ క్రేజ్ రోజురోజుకూ పెరుగుతోందని, ఆధునిక ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్లుగా లీగ్ రూపాంతరం చెందుతోందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. గ్రౌండ్‌లో ప్లేయర్స్ చేసే రన్ చేజ్ లు, హై-స్కోరింగ్ గేమ్స్ బ్రాడ్‌కాస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. జియోస్టార్ స్పోర్ట్స్ సీఈఓ ఇషాన్ ఛటర్జీ మాట్లాడుతూ.. టాటా ఐపీఎల్ 2026 రికార్డు స్థాయి ఎంగేజ్‌మెంట్ సాధించిందన్నారు. డిజిటల్ ఇంటరాక్టివిటీని పెద్ద స్క్రీన్ల పవర్‌తో కలిపి పర్సనలైజ్డ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫ్యాన్స్‌కు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల బ్రాండ్ పార్ట్నర్లకు కూడా మంచి వాల్యూ లభిస్తోందని ఆయన వివరించారు. టోర్నమెంట్ ముందుకెళ్లే కొద్దీ ఈ వ్యూయర్షిప్ నంబర్లు ఇంకా పెరుగుతాయని మేనేజ్మెంట్ ఆశిస్తోంది. మొత్తానికి ఐపీఎల్ 2026 క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## వైభవ్ సూర్యవంశీ భారీ రికార్డ్..

రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ, బలమైన చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. కేవలం 17 బంతుల్లో 52 పరుగులు చేసిన ఈ యువ కెరటం, అందులో కేవలం 15 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తి చేసి ఐపీఎల్ రికార్డులను సమం చేశాడు. మైదానం నలుమూలలా అతను బాదిన షాట్లు చూస్తుంటే, ఒక అనుభవజ్ఞుడైన అంతర్జాతీయ ఆటగాడు ఆడుతున్నట్లు అనిపించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వైభవ్ అద్భుత ప్రదర్శన చూసిన పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్, అతడిని వెంటనే భారత టీ20 జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. ఇంత చిన్న వయస్సులో ఇంతటి పరిణతితో ఆడటం అసాధారణమని, ఐపీఎల్ ముగియగానే అతను టీమ్ ఇండియా నీలి రంగు జెర్సీలో కనిపిస్తాడని అక్మల్ జోస్యం చెప్పారు. సరిహద్దుల అవతల నుంచి కూడా వైభవ్ ప్రతిభకు ప్రశంసలు దక్కడం అతని సత్తాకు నిదర్శనం. వైభవ్ సూర్యవంశీలో ఉన్న అతిపెద్ద బలం అతని భయం లేని బ్యాటింగ్ శైలి. లక్ష్యం చిన్నదైనా, పెద్దదైనా ఏమాత్రం తడబడకుండా బౌలర్లపై విరుచుకుపడటమే ఇతని శైలి. యశస్వి జైస్వాల్‌తో కలిసి అతను అందించిన ఓపెనింగ్ భాగస్వామ్యం రాజస్థాన్ జట్టుకు సునాయాస విజయాన్ని అందించింది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, మ్యాచ్ పరిస్థితులను బట్టి తన ఆటను మార్చుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ వైభవ్ ఆటతీరును సరదాగా ప్రశంసించారు. "ఈ ఒక్క బబ్లూ అందరికంటే భారంగా మారాడు" అంటూ వైభవ్ దూకుడును కొనియాడాడు. అనుభవజ్ఞులైన బౌలర్ల బంతులకు కూడా తన దగ్గర సమాధానం ఉందని వైభవ్ నిరూపించాడు. అతని షాట్ ఎంపిక, మైదానంలో చూపే తెగువ భారత క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకమని నిపుణులు అంటున్నారు. ఏదేమైనా, 15 ఏళ్లకే భారత జట్టులో చోటు సంపాదిస్తే, అది క్రికెట్ చరిత్రలోనే ఒక అద్భుత ఘట్టంగా నిలిచిపోతుంది.



# వికెట్ టేకింగ్ ఆప్షన్ కోసం శివాంగ్ కుమార్ తుది జట్టులోకి

### సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వెల్లడి

టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ తెలిపాడు. తుది జట్టులో ఒక మార్పు చేశామని చెప్పిన ఇషాన్ కిషన్.. వికెట్ టేకింగ్ ఆప్షన్ కోసం శివాంగ్ కుమార్‌ను తుది జట్టులోకి తీసుకున్నామని పేర్కొన్నాడు. దాంతో హర్షల్ పటేల్ ఉద్వాసనకు గురయ్యాడని తెలిపాడు. 'టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకునేవాళ్లం. ముందుగా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు.. బంతిని గమనించి దానికి అనుగుణంగా ఆడాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో మేం మా అత్యుత్తమ ఆటను ప్రదర్శించాలి. బేసిక్స్‌కు తగ్గట్లు ఆడుతూ మా ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలి. పరిస్థితులు ప్రతికూలంగా మారినా ప్రశాంతంగా ఉండాలి. ఈ మ్యాచ్‌లో మేం ఆటను సింపుల్‌గా ఉంచాలని అనుకుంటున్నాం. ప్యాట్ కమిన్స్ రీఎంట్రీ ఎప్పుడా అనేది నాకు తెలియదు. కానీ అతను త్వరలోనే అందుబాటులోకి వస్తాడు. అతను జట్టులోకి వస్తే బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ బలం కూడా పెరుగుతుంది. మా తుది జట్టులో ఒక మార్పు చేశాం. వికెట్ టేకింగ్ ఆప్షన్ కోసంశివాంగ్ కుమార్‌ను తుది జట్టులోకి తీసుకున్నాం. అతను నెట్స్‌లో బాగా బౌలింగ్ చేశాడు.'అని ఇషాన్ కిషన్ చెప్పుకొచ్చాడు. శివాంగ్ కుమార్ కోసం ఎషాన్ మలింగా, హర్షల్ పటేల్‌లను ఇంపాక్ట్ సబ్ లిస్ట్‌లో చేర్చారు. మరోవైపు ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే తెలిపాడు. గాలీ వీస్తుండటంతో మంచు ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పలేమన్నాడు. వర్షం పడే అవకాశాలు ఉండటంతోనే ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నామని




చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయబోతున్నాం. ఆటను మెరుగుపరుచుకోవడానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది. గత మ్యాచ్‌లో ఓడినా.. చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. సాధారణంగా ఈడెన్ గార్డెన్స్‌లో ఇంత గడ్డిని చూడం. పైగా వర్షం పడే సూచనలు కూడా ఉన్నాయి. అందుకే మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం.గాలి వీస్తున్నందున మంచు ప్రభావం ఎంతవరకు ఉంటుందో తెలియదు. ఈ పిచ్ 40 ఓవర్ల పాటు బాగానే సహకరిస్తుంది. కామెరూన్ గ్రీన్ చేయాల్సిందంతా చేస్తున్నాడు. త్వరలోనే బౌలింగ్ చేస్తాడు. మేం తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నాం.'అని అజింక్యా రహానే చెప్పుకొచ్చాడు.

సన్‌రైజర్స్ హైదరాబాద్:అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్/కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, సలిల్ అరోరా, హర్ష్ దూబే, శివాంగ్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, డేవిడ్ పేన్.

కోల్‌కతా నైట్ రైడర్స్:
అజింక్య రహానే (కెప్టెన్), కామెరాన్ గ్రీన్, అంగ్క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), రింకూ సింగ్, రమణ్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి, బ్లెస్సింగ్ ముజరబానీ.

## ధోనీ, కపిల్ దేవ్‌కు క్షమాపణలు చెప్పిన యువరాజ్ సింగ్..

తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌కు స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. ఇలా మాట్లాడవద్దని తన తండ్రికి కూడా సూచించినట్లు పేర్కొన్నాడు.మాజీ క్రికెటర్, కోచ్ అయిన యోగ్‌రాజ్ సింగ్ తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ విజయాల్లో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతని కెప్టెన్సీ రాకుండా ధోనీ అడ్డుకున్నాడని యోగ్‌రాజ్ సింగ్ పలు ఇంటర్వ్యూల్లో ఆరోపించాడు. అంతేకాకుండా తన కెరీర్ త్వరగా ముగియడానికి దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ కారణమని చెప్పాడు. ఆ సమయంలో అతన్ని చంపాలనుకున్నానని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న యువరాజ్ సింగ్‌ను తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు గురించి ప్రశ్నించగా విచారం వ్యక్తం చేశాడు. ఇలా మాట్లాడకుండా తన తండ్రిని అడ్డుకునే ప్రయత్నం చేశానని తెలిపాడు. 'నేను కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీలకు క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. ఇది సరికాదని మా నాన్నకు కూడా చెప్పాను'అని ఆ ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ బదులిచ్చాడు. 1980లో భారత జాతీయ జట్టు నుంచి కపిల్ దేవ్ తనను తప్పించారని, ఆ తర్వాత నార్త్ జోన్, హర్యానా జట్ల నుంచి కూడా తొలగించాడని యోగ్ రాజ్ సింగ్ ఆరోపించాడు. ఆ సమయంలో కపిల్ దేవ్‌ను చంపాలనుకున్నానని గతేడాది ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. చండీగఢ్‌లోని కపిల్ నివాసానికి పిస్టల్‌తో వెళ్లానని చెప్పుకొచ్చాడు. 'కపిల్ దేవ్ భారత్, నార్త్ జోన్, హర్యానా జట్లకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు నన్ను అకారణంగా జట్టు నుంచి తొలగించాడు. నా భార్య(యువరాజ్ సింగ్ తల్లి) ఈ విషయమై కపిల్ దేవ్‌ను నిలదీయాలని కోరింది. ఆ వ్యక్తికి బుద్ధి చెబుతానని నేను ఆమెతో అన్నాను. నా పిస్టల్ తీసుకుని సెక్టర్ 9లోని కపిల్ ఇంటికి వెళ్లాను. అతను తన తల్లితో కలిసి బయటకు వచ్చాడు. నేను అతడిని చాలా తిట్టాను. నీ వల్ల నేను ఒక స్నేహితుడిని కోల్పోయానని అరిచాను.నువ్వు చేసిన పనికి ప్రతిఫలం అనుభవిస్తావని చెప్పాను. నీ తలలోకి బుల్లెట్ దింపాలనుంది. కానీ నీ పక్కన ఉన్న నీ పుణ్యమూర్తి అయిన తల్లి కోసం వదిలేస్తున్నాను అని చెప్పాను. ఆ క్షణమే నేను క్రికెట్ ఆడకూడదని, యువీని ఆడించాలని నిర్ణయించుకున్నాను'అని యోగరాజ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. యోగరాజ్ విమర్శలు కేవలం కపిల్ దేవ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిషన్ సింగ్ బేడీ, ఎంఎస్ ధోనీ వంటి ఇతర దిగ్గజాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించాడు. 'నేను బిషన్ సింగ్ బేడీ, కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీల గురించి మాట్లాడుతున్నాను. నేను ఎవరితో అయితే ఉన్నానో వారి గురించి మాట్లాడగలను. వారు ప్రజలను చాలా హీనంగా చూశారు. తప్పు ఎప్పుడూ తప్పే. రెండు తప్పులు కలిసి ఒక ఒప్పిదాన్ని చేయలేవు. మన క్రికెటర్లను, జట్టును మన కెప్టెన్లే నాశనం చేశారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు రాస్సీ వాన్ డెర్ డస్సెన్ గుడ్ బై!

దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్, వెటరన్ బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో 37 ఏళ్ల వయసులో ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన అంతర్జాతీయ కెరీర్లో దక్షిణాఫ్రికా తరఫున మూడు ఫార్మాట్లలోనూ ప్రాతినిధ్యం వహించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించాడు.తన రిటైర్మెంట్‌ను ప్రకటిస్తూ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యంత భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశాడు. "దక్షిణాఫ్రికా జెర్సీని ధరించడం అనేది ఓ ఆటగాడిగా నా జీవితంలో అత్యున్నత శిఖరం. ఈ ప్రయాణం నా పట్టుదలను, అంకితభావాన్ని నిరంతరం పరీక్షిస్తూనే.. మరిచిపోలేని గౌరవాన్ని అందించింది. నా దేశం కోసం ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన అతిపెద్ద పురస్కారంగా భావిస్తాను" అని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ రాసుకొచ్చాడు. అంతర్జాతీయ మ్యాచ్‌ల నుంచి తప్పుకున్నా.. దేశవాళీ క్రికెట్లో తన జట్టు 'లయన్స్' తరఫున ఆడతానని, భవిష్యత్తులో కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించే ఆలోచన ఉందని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ స్పష్టం చేశాడు.అంతర్జాతీయ వేదికలపై రాణించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న లీగ్ అయిన ఐపీఎల్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. 2022లో రాజస్థాన్ రాయల్స్ తరఫున రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అయితే ఆ జట్టులో ఉన్న విపరీతమైన పోటీ కారణంగా రాస్సీ వాన్ డెర్ డస్సెన్‌కు కేవలం మూడు మ్యాచ్‌ల్లో కేవలం 22 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత జరిగిన వేలంలో ఏ జట్టూ ఆసక్తి చూపకపోవడంతో ఐపీఎల్‌లో రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ప్రస్థానం త్వరగానే ముగిసింది.ఈ స్టార్ క్రికెటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఆలస్యంగా అంటే 2019లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టినప్పటికీ.. అతి తక్కువ కాలంలోనే దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్ వెన్నెముకగా మారాడు. తన కెరీర్లో మొత్తం 18 టెస్టులు, 71 వన్డేలు, 57 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 6 అర్ధ సెంచరీలతో 905 పరుగులు సాధించగా.. వన్డేల్లో 6 సెంచరీలు, 17 అర్ధ సెంచరీల సాయంతో 2,657 పరుగులు చేసి అద్భుతమైన సగటును నమోదు చేశాడు. టీ20 ఫార్మాట్లో 10 అర్ధ శతకాలతో 1,406 పరుగులు బాదాడు.ఆగస్టు 2025లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో చివరిసారిగా దక్షిణాఫ్రికా జెర్సీలో కనిపించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన ఆటతో జట్టుకు ఎన్నో క్లిష్ట సమయాల్లో అండగా నిలిచాడు. ముఖ్యంగా వన్డేల్లో డస్సెన్ స్థిరమైన బ్యాటింగ్ జట్టుకు ఎంతో బలాన్ని ఇచ్చేది. ఇప్పుడు ఆయన రిటైర్మెంట్‌తో దక్షిణాఫ్రికా మిడిలార్డర్‌లో ఓ శకం ముగిసినట్లయింది. ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తూ సహచర ఆటగాళ్లు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# రామాయణ టీజర్ విడుదల




రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సం బంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు. దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.


# వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?



దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది.

ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.

# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్




విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

# ఏడేళ్ల కల సాకారం కాబోతోంది



## రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.

# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్





సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.

# మా ఇంట్లో ఆంజనేయుడిపై సూర్యకిరణాలు

## ప్రత్యేక వీడియో పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి





అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు. తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యాన్ని ఈ వీడియోలో చూపించారు. ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను' అని ఆయన ఈ వీడియో షేర్ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.



## తెలుగులో తొలి ఏఐ చిత్రం...

# అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.